మనం

అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శనివారం - 26 - అక్టోబర్ - 2024 : పేజీలు 8

# అనంతపురం జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయండి

## రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌ను కోరిన అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం అక్టోబర్ 25 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, పారిశ్రామిక అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి శాఖ మంత్రి టి జి. భరత్ ను కోరారు. శుక్రవారం అయన కర్నూలుకు వెళ్లి రాష్ట్ర పరిశ్రమల అధివృద్ధి శాఖ, జిల్లా ఇన్ ఛార్జి మంత్రి భరత్‌ని కలిసారు. ఎం.ఎస్.ఎం.ఈ. పార్కుల ఏర్పాటుపై మంత్రితో

మిగతా 2లో

# ట్రా 'ఫికర్' లేదా..?

- జాతీయ రహదారిపై 'అస్తవ్యస్తం'
- పద్మవ్యూహం తలపిస్తున్న ట్రాఫిక్
- పోలీసులుంటే ఒకలా.. లేకుంటే మరోలా



**ముదిగుబ్బ అక్టోబర్ 25, మనంన్యూస్ :** నిత్యం వందలాదిగా వాహనాల రద్దీ...దీనికి తోడు బస్ స్టాప్ ప్రాంతంలో రోడ్డు దాటాలంటేనే వెన్నులో వణుకు.. ఇక చిన్నారులు, వయసు మీద పడిన వృద్ధుల దుస్థితి మరీ దారుణం. చెన్నై-హైదరాబాద్ జాతీయ రహదారికి అనుకునే వున్న ముదిగుబ్బలో బస్సులు, లారీలు, ఆటోలు, ద్విచక్రవాహనాలు ఇలా ఒకటేమిటి వందలాదిగా తిరుగుతుంటాయి. వీటికి తోడు పుట్టపర్తి, పులివెందుల, ధర్మవరం, అనంతపురం ప్రాంతాలకు వెళ్లే బస్సులకు ఇదే కేంద్ర బిందువుగా మారింది. ఇక పోతే బస్ స్టాప్ కూడలిలో అడ్డదిడ్డంగా తోపు డు బండ్లు, ఇతర వ్యాపార సముదాయలు, షాపింగ్‌కి వచ్చి వెళ్లే వారిసంఖ్య కూడా ఎక్కువైంది. దీంతో వ్యాపార సముదాయాల ఎదుట పార్కింగ్ చేస్తున్న ద్విచక్ర వాహనాల పరిస్థితి ఇక చెప్పేది కాదు. దీంతో ఇక్కడ ట్రాఫిక్

మిగతా 2లో



# రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంచండి



✦ బ్లాక్ స్పాట్లు గుర్తింపు ✦ హెల్మెట్ తప్పనిసరి ✦ జీవితాలను కాపాడాలి ✦ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలు చేపట్టాలని.. జీవితాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి క్లెయిమ్ సెటిల్మెంట్ కమిటీ మరియు రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని, అక్కడ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించాలన్నారు. బ్లాక్ స్పాట్లలో లైటింగ్, బోర్డ్, సిగ్నల్ లాంటివి ఏర్పాటు చేయడం జరిగిందని ఇంకను ఎక్కడైనా చేయవలసిన అవసరముంటే ఇందుకోసం ప్రతిపాదనలు పంపించాలన్నారు. ప్రమాదాలు జరిగే చోట ఇక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలపాలని, సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.

**అనంతపురం, అక్టోబర్ 25 (కలెక్టరేట్) మనంన్యూస్ :** ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరిం చడంపై ప్రజలకు అవ గాహన కార్యక్రమాలు ఎన్జీవో కలిసి నిర్వ హించాలన్నారు. మోటార్ సైకిళ్లను నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఫ్యాన్సీ హెల్మెట్ ధరించిన వారిని గుర్తించి నగదు అవార్డును ప్రకటించడం ద్వారా వాటిని ప్రోత్సహించినట్టు అవుతుందన్నారు. అలాగే ఎన్జీవోలు రాబోయే రోజుల్లో ఇంకా ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతివారం ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. అనంతపురం పట్టణంలోని పాఠశాలలలో హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతను, ట్రిపుల్ రైడింగ్, డ్రంకెన్ డ్రైవింగ్, సంబంధిత సమస్యలు అవగాహన కార్యక్రమాలు నిర్వహి ంచడం జరిగిందని తెలిపారు. అనంతపురం నగరంలో40 సీసీ కెమెరాల ఇన్స్టాలేషన్ పూర్తి చేసేందుకు టెండర్లను ఇప్పటికి రెండు సార్లు

మిగతా 2లో



# బీసీ పథకాలకు నిధుల కొరత రానివ్వం

- రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖామంత్రి ఎస్.సవితమ్మ

**పెనుకొండ అక్టోబర్ 25 మనంన్యూస్ :** బీసీ అభ్యున్నతికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, వెనుకబడిన తరగతుల సంక్షేమ పథకాలకు నిధుల కొరత రానివ్వబోమని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత స్పష్టంచేశారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లో ఉన్న తన కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖాధికారులతో శుక్రవారం మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏయే పథకాలు అమలవుతున్నాయి వాటి పురోగతి ఏ స్థాయిలో ఉందో అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులపైనా ఆరా తీశారు. బీసీ భవనాలు, కాపు భవనాల ప్రగతితో పాటు

మిగతా 2లో



# రామాపురం తుపాకీ కాల్పుల కేసును చేదించిన పోలీసులు



పది మంది ముఠా సభ్యులు అరెస్ట్ ▪ జిల్లా ఎస్పీ రత్న

**ధర్మవరం అక్టోబర్ 25 మనం న్యూస్ :** ఈనెల 20న ధర్మవరం నియోజకవర్గం పరిధిలోని బత్తలపల్లి మండలం రామాపురం క్రాస్ వద్ద జరిగిన తుపాకుల కాల్పుల కలకలంకేసునుపోలీ సులు ఐదు రోజుల్లోనే చేదించారు. సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న శుక్రవారం ధర్మవరం డిఎస్పీ కార్యాలయంలో విలేకరు లకు ఈ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నకిలీ బంగారం వ్యాపార విషయంలో అనంతపురం- కదిరి జాతీయ రహదారి బత్తలపల్లి మండలం రామాపురం కూడలిలో ఈనెల 20వ తేదీ తెల్లవారు జామున రెండు ముఠాల మధ్య కాల్పులు జరిగాయన్నారు.ఈ వ్యవహారంలో రెండు ముఠాలకు చెందిన పదిమందిని అరెస్టు చేసినట్లు ఎస్.పి తెలిపారు.ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని కేవలం ఐదు రోజుల్లోనే చేదించడం జరిగిందన్నారు. ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు నేతృత్వంలో

మిగతా 2లో

# మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలి

- మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ
- మెప్మా సభ్యులు తయారు చేసిన వస్తువులు కొనుగోలు చేయండి.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం అక్టోబర్ 25 మనం న్యూస్ ప్రతినిధి :** మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద మెప్మా సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్ ను శుక్రవారం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ప్రారంభించారు.కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూనగరం, పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న

మిగతా 2లో

# అనంతపురం జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయండి

చర్చించారు. అనంతపురం జిల్లాలో పరిశ్రమలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.కాగా టీజీ భరత్ ను అనంతపురం జిల్లా ఇన్ ఛార్జి మంత్రిగా నియమించిన నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి కర్నూలుకు వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా తన అర్బన్ నియోజకవర్గం అభివృద్ధితో పాటు పలు అంశాలపై మంత్రితో ఎమ్మెల్యే దగ్గుపాటిచర్చించారు.జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే.. గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు తగ్గుతాయన్నారు. అనంతపురం నగరంలో కూడా మహిళలు ఎక్కువ మంది ఉన్నారని, వారు పని చేసేందుకు ఉత్సాహంగా ఉన్నప్పటికీ సరైన ఉపాధి లేదన్నారు. కనుక అనంతపురం సమీపంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే.. వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించగలవన్నారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసి చిన్న, సూక్ష్మ పరిశ్రమలస్థాపనకు ప్రోత్సాహకాలు అందించాలని మంత్రిని కోరారు. ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు మంత్రి టీ.జీ. భరత్ స్పందిస్తూ త్వరలోనే అనంతపురం వస్తానని అక్కడ అన్ని అంశాలు చర్చించు కుందామన్నారు. కార్యక్రమంలోఅనంతపురం నియోజకవర్గ పరిశీలకుడు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

# ట్రా 'ఫికర్' లేదా..?

అస్తవ్యస్తంగా మారింది. ఈ కారణాలతో ట్రాఫిక్ కాస్తా పద్మవ్యూహాన్ని తలపిస్తోంది. **పోలీసులుంటే ఒకలా...**పోలీసులుంటే ఒకలా, లేకుంటే పరిస్థితి మరోలా ఇక్కడి పరిస్థితి వుంది. ఇక్కడి ట్రాఫిక్ నియంత్రణ పరిస్థితి పోలీసులకు తల పోటుగా మారింది. అయితే వారానికి ఒకసారి జరిగే వారపు సంత రోజు అయితే పరిస్థితి భిన్నంగా ఉంటుంది. ఆరోజు పోలీసులు కేవలం ఒకరిద్దరు హోం గార్డులను అధికారులు నియమిస్తారు. దీంతో వారి మాట ఎవరూ వినే పరిస్థితి ఇక్కడ కనిపించదు. అతి కష్టంపై ట్రాఫిక్ నియంత్రణ చేసినప్పటికి వారు ఇలా వెళ్లగానే 'కుక్క తోక వంకర' అన్న చందంగా తయారవుతోంది. **రెగ్యులర్ సిఐ లేకనే..**ప్రస్తుతం ఇంచార్జ్ సిఐగా రూరల్ సిఐ శ్యామ్ రావు ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. అయితే ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారించి కొంత మేర ట్రాఫిక్ కంట్రోల్ చేసినప్పటికి మళ్ళీ యథాస్థానానికి చేరుకుంది. ఈయనకు రూరల్ సర్కిల్ పరిధిలోని పట్నం, తాడిమర్రి స్టేషన్ల పర్యవేక్షణ ఉంటుంది. ఇంచార్జ్ పాలన కష్ట తరంగా మారుతోంది. రెగ్యులర్ సిఐని నియమిస్తే గాని పరిస్థితి అదుపులోకి వచ్చే పరిస్థితి కనబడలేదు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలి

నిరుపేదలు మెప్మా ఆధ్వర్యంలో వారు తయారు చేసిన వస్తువులను ప్రతి నెల మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్రదర్శనగా ఏర్పాటు చేసి ప్రజలకు వాటిని విక్రయించడం జరుగుతోందన్నారు. వచ్చిన డబ్బుతో ఆర్థిక అభివృద్ధి చెందడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.తక్కువ పెట్టుబడితో మంచి వస్తువులను నాణ్యతగా తయారు చేస్తున్నారన్నారు.తాము కూడా తమ ఇళ్లకు ఇటువంటి వస్తువులను కొనుగోలు చేస్తున్నామన్నారు. కనుక ప్రతి ఒక్కరూ మెప్మా సభ్యులు తయారు చేసిన వస్తువులు కొనుగోలు చేసి వారి ఆర్థికభివృద్ధికి తోడ్పడాలన్నారు.మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఇది ఎంతగానో దోహదపడ గలదన్నారు.కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్, మెప్మా పి.డి, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో ప్లాస్టిక్ దుకాణాలపై దాడులు

ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలి

మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్



**ధర్మవరం అక్టోబర్25 మనంన్యూస్ :** పట్టణంలో ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ విజ్ఞప్తి చేశారు.శుక్రవారం ఆయన సిబ్బందితో కలిసి ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న పలు దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఎన్టీఆర్ సర్కిల్, అంజుమాన్ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్ కొత్తపేట లలో ప్లాస్టిక్ కవర్ల దుకాణాలు, వినియో గిస్తున్న షాపులపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు దుకాణల్లో 136 కేజీల ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకొని,విక్రయ దారులకు రూ.21, 500 జరిమానా విధించారు. ఇకపై నిత్యం ప్లాస్టిక్ పై దాడులు ఉంటాయని, వ్యాపారులందరూ పూర్తిగా ప్లాస్టిక్ నిషేధం పాటించాలన్నారు. ఎవరైనా విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని, జరిమానాలు విధిస్తామని కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రామాపురం తుపాకీ కాల్పుల కేసును చేదించిన పోలీసులు

సిఐలు ప్రభాకర్, నాగేంద్రప్రసాద్, రెడ్డప్ప, బత్తలపల్లి ఎస్ఐలు,నాలుగు బృందాలుగా ఏర్పడి ఈ ముఠా సభ్యుల కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.జరిగిన సంఘటనలో హైదరాబాద్కుచెందిన 8, మంది ముఠా సభ్యులు, షికారి పాలెం గ్రూపుకు చెందిన మరో ఇద్దరు ముఠాసభ్యులను అరెస్టు చేశామన్నారు. నిందితులు తెలంగాణ రాష్ట్రంకు చెందిన వారన్నారు. జనగాం జిల్లా నార్మెట్ట గ్రామానికి చెందిన పులి అరవింద్ కుమార్, ప్రస్తుతం హైదరాబాద్ లోని పాపిరెడ్డి నగర్,జగద్గిరీగుట్టలోఉంటున్నాడన్నారు. అదే విధంగా గుల్ల నాగరాజు, కిసరి నరేష్, జాన్వేష్, సాయి రితీష్ రెడ్డి,సంతక సతీష్, షేక్ షంషేర్ ఖాన్,అజోజి అరవింద్ కుమార్,పోమరి బంగారి, రాణా హరీష్, రాణా నూర్, పోమరి విలాస్ లను అరెస్టు చేసి వారి నుండి రెండు కార్లు, రెండు నకిలీతుపాకులు, 19నకిలీ బుల్లెట్లు, రెండు కిలోల నకిలీ బంగారం, పూసల చైను, ఒక వాకి టాకి, మైకు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నిందితులను బత్తలపల్లి మండలం వేలుపుమదుగు క్రాస్ వద్ద శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్.పి తెలిపారు. తదుపరికేసు పూర్వాపరాలు తెలుపుతూ అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం షికారి పాలెంకు చెందిన పోమారి బంగారి,రాణా హరిష,రాణా నూర్, పోమరి విలాస్ లు కలిసి అసలు బంగారం ముసుగులో నకిలీ బంగారాన్ని విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. వీరు తెలంగాణ రాష్ట్రంలోని జనగామ జిల్లా, మానసపల్లి గ్రామంలోని నరేశ్ ను సంప్రదించి, నకిలీ బంగారాన్ని రూ.15 లక్షలకు విక్రయించడానికి ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. షికారిపాల్యం ముఠా వారు నకిలీ బంగారం అమ్మకం గురించి ముందుగానే తెలిసిన నరేష్, హైదరాబాదుకు చెందిన పులి అరవింద్ కుమార్ ను సంప్రదించి,ముఠా సభ్యులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. సైబర్ క్రైమ్ లో ఎథికల్ హ్యాకర్ అయిన అరవింద్, తన సహాయకులతో కలిసి రైడ్ ను ప్లాన్ ద్వారా ఇలా నకిలీ బంగారం విక్రయించేముఠాల గురించి ప్రజలలో అవగాహన కల్పించడానికి తన "ఎ.కె. సైబర్ న్యూస్ యూట్యూబ్" ఛానెల్లో అప్లోడ్ చేయడానికి జరిగే సంఘటనలను రికార్డ్ చేయాలని ప్లాన్ చేయడం జరిగిందన్నారు.ఈ మేరకు ఈనెల 20న నిర్ణీత సమయం ప్రకారం సుమారు 09.00 గంటలకు శికారిపాలెంముఠా,పులిఅరవింద్ బృందం బత్తలపల్లి మండలం రామాపురం క్రాస్ వద్ద సమావేశం కావడం జరిగిందన్నారు. సమావేశంలో ఘర్షణ జరగడంతో పులి అరవింద్ సహాయకులు వారు తీసుకువెళ్ళిన డమ్మీ పిస్టళ్లతో కాల్పులు జరపగా రెండు గ్రూపులు అక్కడి నుండి పారిపోవడం జరిగింద న్నారు.ఈ ఘటనకు ఉపయోగించిన బొమ్మ తుపాకులను నితీష్ రెడ్డి, జాన్వేష్ లు హైదరాబాద్లోని కోటి నుండి ఒక్కొక్కటి రూ.400కి కొనుగోలు చేశారన్నారు. ఈ తుపాకులు నిజమైనవిగా కనిపించినప్పటికీ,ధ్వని ప్రభావాలను మాత్రమే ఉత్పత్తి చేశాయని, వీటితో ప్రాణాపాయం ఉండదన్నారు.ఘర్షణ సమయంలో బాధితులను బెదిరించడానికి వాటిని ఉపయోగించడం జరిగిందన్నారు.ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకొన్నశ్రీసత్యసాయిజిల్లా ఎస్.పి. ధర్మవరండి. ఎస్.పి.పర్యవేక్షణలో నాలుగు బృందా లను ఏర్పాటు చేసి, హైదరాబాద్ కు చెందిన 8 మంది ముద్దాయిలను బతలపల్లి మండలం వెల్పుమడుగు క్రాస్ వద్ద శుక్రవారం ఉదయం అరెస్టు చేయడం జరిగిందన్నారు. పరారీలో ఉన్న షికారి పాల్యం గ్రూపుకుచెందిన హరీషను కూడా అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ కేసులో ఇంకా షికారి పాల్యం గ్రూపుకు చెందిన ముద్దాయిలు రాణా బాబు రావు, పోమరి విలాస్, ఇలాచి లను అరెస్టు చేయాల్సి ఉందన్నారు.కేసునుఐదు రోజుల్లో చేదించిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్.పి.వి. రత్న అభినందించారు.అంతేకాక రివార్డ్స్ ను ప్రకటించారు.విలేకర్ల సమావేశంలో ఎస్పీ తో పాటు, ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు, సి ఐ లు నాగేంద్రప్రసాద్ ప్రభాకర్, రెడ్డప్ప, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ పథకాలకు నిధుల కొరత రానివ్వం

కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలపైనా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీసీల అభివృద్ధి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్నికల్లో బీసీలకు అభ్యున్నతికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చనున్నామన్నారు. బీసీ సంక్షేమ శాఖలో అమలు చేసే పథకాలను నిధులు కొరత రానివ్వబోమని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బీసీ ఏ కులాల్లోని సంచార జాతుల కోసం చేపట్టబోయే పథకాలు గురించి అడిగి తెలుసున్నారు. సీడ్ పథకంతో సంచార జాతులకు ఎంతో మేలుకలుగుతుందన్నారు. ఈపథకంపై బీసీ-ఏలో అవగాహ కల్పించాల న్నారు. బీసీ హాస్టళ్లలో డైట్ బిల్లు కొంత మేర చెల్లించాలని, మిగిలిన బకాయిలను త్వరలోనే చెల్లిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.



**26 జిల్లాల్లోనూ డీఎస్సీ కోచింగ్ సెంటర్లు:** ఉద్యోగాల కల్పనలో బీసీ యువతకు వెన్నుదన్నుగా నిలిచే బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా కోచింగ్ నిర్వహిస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. త్వరలో జరగబోయే డీఎస్సీ పరీక్షకు సంబంధించి, 26 జిల్లా కేంద్రాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయలేదని, త్వరితగతిన ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా అన్ని ప్రవేశ పరీక్షలకు కోచింగ్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. నోటిఫికేషన్లు వచ్చినప్పుడు మాత్రమేకోచింగ్ సెంటర్లు నిర్వహించకుండా, దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ఆయా ఉద్యోగాలు,క్యాడర్లనుబట్టి బీసీ యువతకు కోచింగ్ ఇచ్చే ఆలోచన ఉందన్నారు. ఉద్యోగ, ఉపాధి కల్పనలో బీసీ యువతకు సీఎం చంద్రబాబు నాయుడు వెన్నుదన్నుగా ఉంటున్నారన్నారు. **కేంద్ర పథకాలకు నిధుల కొరత రానివ్వం:**గత జగన్ పాలన రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించకపోవడం వల్ల ఎన్నో కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోలేకపోయామని మంత్రి సవిత తెలిపారు. రాబోయే 5 ఏళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వమిచ్చే అన్ని పథకాలనూ వినియోగించుకోడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఏయే కేంద్ర ప్రభుత్వాలకు ఎంతమేర రాష్ట్ర వాటా చెల్లించాలో చెబితే, ఇవ్వడానికి సీఎం చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారన్నారు. బీసీలకు మేలు కలిగే పథకాలకు నిధులు కొరత రానివ్వబోమని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఈ సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, డైరెక్టర్ మల్లికార్జున, గురుకులాల కార్యదర్శి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంచండి

పిలవడం జరిగిందని, ఎవరు ముందుకు రాలేదని మున్సిపల్ అధికారులు తెలపగా, మరొకమారు టెండర్లకు పిలిచి ఎవరు రానిపక్షంలో ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవా ల్సిందిగా అనంతపురం మున్సిపల్ అధికారులకు సూచించారు. అదేవిధంగా జిల్లాలో 125 సీసీ కెమెరాలు 4 మెగా పిక్సర్స్ వర్కింగ్లో ఉన్నాయని, దీనిని 8 మెగా పిక్సర్స్ గా అప్డేట్ చేయాలని పోలీస్ శాఖ వారు కోరారని, దీనికి సంబంధించి ఏడు రోజుల్లోగా పనులు పూర్తి చేయాలని అనంతపురం కార్పొరేషన్ అధికారులకు ఆదేశించారు. నగరంలో సాక్షి ఆఫీస్ రూట్ లో, శిల్పారామం, కళ్యాణదుర్గం రోడ్, తపోవనం, రోడ్లో లైటింగ్ ఏర్పాటు, తదితర ఏర్పాట్లు చేయడం జరిగిందని, దీని ద్వారా ప్రమాదాలు తగ్గాయని తెలిపారు.హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించినవప్పటి హారాన్నిఅమలు చేయడానికి జిల్లాలోని సంబంధిత అధికారులు మొదటి ప్రమాద నివేదిక ( ఎఫ్ఏ ఆర్)ని క్లెయిమ్ విచారణ అధికారి (ఆర్డీవో)కి నిర్ణీత కాలంలో పంపాలని, సంబంధిత పత్రాలను తయారుచేసి ఆన్లైన్ ద్వారా నమోదు చేసి బాధితులకు త్వరితగతిన పరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హైవే హెల్ప్ లైన్ (ఎమర్జెన్సీ ) నెంబర్ 1033 పై విస్తృతంగా అవగా హన కల్పించాలన్నారు. జాతీయ రహదారులపై ఎక్కువ ప్రమా దాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టే విధంగా చూడాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ.. బ్లాక్ స్పాట్ నందు ఒక సంవత్సరకాలంలో 13 ప్రమాదాలు జరిగా యని,అందులో 15 మంది మరణించారని, మనం గుర్తించిన బ్లాక్ స్పాట్ నందు మరల ప్రమాదాలు జరుగుతున్నాయి అంటే వీటిపై ప్రత్యేక ఇంజ నీరింగ్ విభాగంలో వారు ప్రత్యేక దృష్టి పెట్టాల న్నారు. అలాగే జిల్లాలోని పట్టణ ప్రాంతాలలో ఆర్టీసీ బస్సులు అతివేగంగా నడిచి ప్రమాదాలకు గురవుతున్నాయని, దీనికి సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ఆర్టీసీ ఆర్ఎం ను అడగగా, బస్సును డిపో నుండి తీసుకొని వెళ్ళి సమయంలో డ్రైవర్, కండక్టర్లకు ఆల్కహాల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అలాగే డ్రైవర్లకు జోనల్ ట్రైనింగును ఇవ్వడం జరుగుతూ ఉంటుందని, జనవరి నుంచి అక్టోబర్ వరకు ఐదు ప్రమాదాలు జరిగాయని, మూడు ప్రమాదాలకు సంబంధించిన డ్రైవర్లను సస్పెండ్ చేసామని,ఇంకొకప్రమాదంలో డ్రైవర్ మరణించ చడం జరిగిందని, మరొక ప్రమాదంలో డ్రైవర్ ప్రమేయం లేదని గుర్తించడం జరిగిందని దీనికి సంబంధించిన నివేదికలు అందజేయడం జరిగిం దని ఆర్టీసీ ఆర్ఎం తెలిపారు.ఈ సమావేశంలో డిటిసి వీర్రాజు, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిఎంహెచ్ఓ ఈబి దేవి, డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, డీఎస్పీలు, జిల్లా ఎన్టీఆర్ వైద్య సేవకోఆర్డినేటర్ కిరణ్కుమార్ రెడ్డి ,ఆర్ అండ్ బి, నేషనల్ హైవే అధికారులు, ట్రాఫిక్ సిఐ, వివిధ శాఖల అధికారులు, ఎన్జీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి పోలీసులే స్నేహితులు



- అమ్మను మించిన దైవం లేదు
- తల్లిదండ్రుల నమ్మకాన్నివమ్ము చేయకండి
- ఆకర్షణకు లోను కాకుండా లక్ష్యసాధన కోసం కృషి చేయండి
- సైబర్ క్రైమ్ అవగాహన సమావేశంలో సీఐ చిన్న గౌస్

**బెలుగుప్ప అక్టోబర్ 25 మనంన్యూస్ :** సమాజానికి పోలీసులెె స్నేహితులని, అమ్మను మించిన దైవం లేదని, తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయొద్దని, ఆకర్షణకు లోను కాకుండా లక్ష్యసాధన కోసం కృషి చేయాలంటూ ఉరవకొండ రూరల్ సీఐ చిన్న గౌస్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరి బాయి పాఠశాల నందు ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్ అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సీఐ చిన్నగౌస్ తో పాటు బెలుగుప్ప ఎస్ఐ శివ అదే విధంగా కస్తూరి బాయి పాఠశాల ఎస్ఓ నాగరత్న బాయి లతో కలసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకోసం మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్ములను చదివిస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉన్నత చదువులు చదివి వారి ఆశలను నెరవే ర్చాలన్నారు. కొంతమంది పని పాట లేని ఆకతాయిలు అదేపనిగా విద్యార్థులను ఆకర్షించి వారిని ముగ్గులో దింపి జీవితాలను నాశనం చేస్తున్నారని వారిపట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. తాను పోలీస్ అధికారిగా ఉన్నప్పుడు ఒక సంఘటన జరిగిందని ఆయన అన్నారు. 13 సంవత్సరాల ఒక గొప్పింటి అమ్మాయి బతుకు తెరువు కోసం వచ్చిన ఒక యువకుని పట్ల ఆకర్షితులై అతని వెంట దేశ రాజధాని ఢిల్లీ కి వెళ్లిందన్నారు. అక్కడి నుండి అతను ఆ అమ్మాయిని ఒక కొండ ప్రాంతాల్లో నివసించే చిన్న గుడిసెలో ఉంచి తినడానికి తిండి కూడా అందించ కపోవడంతో ఆ అమ్మాయి అనేక ఇబ్బందులు ఎదుర్కొని తాను మోస పోయానని అప్పుడు తెలుసు కుందన్నారు. అప్పట్లో మొబైల్ ఫోన్లు లేవని డబ్బా ఫోన్ ద్వారా తమ కు సమాచారం అందించిందని ఆయన అన్నారు. తాము దాదాపు 2000 కిలోమీటర్లు వెళ్లి ఆ అమ్మాయిని రక్షించి తల్లిదండ్రుల వద్దకు చేర్చ మన్నారు. ఈ సందర్భంగా ఆ అమ్మాయి తమతో మాట్లాడుతూ తాను ఒక గదిలో ఉండి చదువుకునే దానిని ఒక అబ్బాయి రోజు వచ్చి తాను చదువుకునే కిటికి ఎదురుగా నిల్చునేవాడిని ఆ అమ్మాయి తెలిపిందన్నారు. ఒక వారం తర్వాత అతను కనిపించలేదని తాను వెళ్లే స్కూల్ దగ్గర అతను కనిపించడంతో అతను మాటలకు ఆకర్షితులై తల్లిదండ్రులు గుర్తుపట్టకుండా ఒక బుర్కా ధరించి అతని వెంట వెళ్లాలని ఆమె తెలిపిందన్నారు. అతని వెంట వెళ్లిన తర్వాత తల్లిదండ్రులు గుర్తొచ్చి నా జీవితం నేనే చేతులారా నాశనం చేసు కుంటున్నానని తెలుసుకొని అమ్మాయి తిరిగి వచ్చిందని ఆయన అన్నారు. ఇప్పుడు ఆమె సాఫ్ట్ వేరే ఇంజనీర్ గా పనిచేస్తూ జీవితాన్ని ఆనందంగా గడుపు తుందన్నారు. కావున విద్యార్థులు ఎవరు యువకుల పట్ల ఆకర్షణ కాకుండా మీ జీవితాలను చక్క దిద్దుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శివశంకర్ నాయక్, నరసింహులు, ఎస్ బి జమేధర్ మోహన్, కానిస్టేబుల్ జనార్ధన్, నాగరాజు, ముక్కనేశ్వర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశుగణన సర్వేపై గోడ పత్రికలు



**హిందూపురం టౌన్ అక్టోబర్ 25 మనం న్యూస్ :** హిందూపురం డివిజన్ పశుసంవర్ధకశాఖ పరిధి లోని 11 మండలాలలో 1,85,000 నివాస గృహాలలో అక్టోబర్ 25 నుండి వచ్చే యేడాది ఫిబ్రవరి 28 తేదీ వరకు 21 వ అఖిల భారత పశుగణన సర్వేను నిర్వహించనున్నట్లు డిప్యూటీ డైరెక్టర్ డా.పి, పెంచలయ్య తెలిపారు.ఎన్యూమరేటర్లు ప్రతి నివాస గృహాన్ని సందర్శించి వారికి ఉన్న గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు, గాడిదలు, కంచర గాడిదలు, ఒంటెలు, ఏనుగులు, కుక్కలు, కుందేళ్ళు మొదలైన జంతువులు, కోళ్ళు, బాతులు, టర్కీ కోళ్ళు, ఇతర కోడి జాతి పక్షులు వివరాలను పశుగణనలో సేకరిస్తారు.ఈ సందర్భంగా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నివాసంలో ఆయన వ్యక్తిగత సహాయ కులు బాలాజి మరియు హిందూపురం మున్సిపల్ కమీషనర్ సంఘం శ్రీనివాసులు డాక్టరు పెంచలయ్య శుక్రవారం పోస్టర్లు విడుదల చేస్తూ మాట్లాడారు. పశుగణన సేకరణకు మీ ఇంటివద్దకు వచ్చే ఎన్యూమరేటర్లుకు తగిన సమాచారం తెలియచేసి వారికి సహకరించాలని మరియు ఈ గణాంకాల ఆధారంగా పశు సంవర్ధక శాఖ ద్వారా పథకాల రూపకల్పన, మందుల బడ్జెట్, ఇతర సంక్షేమ పథకాలు అందించడానికి ఈ పశుగణన దోహదపడుతుందని తెలియచేస్తూ పశుగణన పోస్టర్ లను విడుదల చేసి ఎన్యూమరేటర్లుకు పశుగణన కిట్లు అందచేశారు.డివిజన్ పరిదిలో 110 ఎన్యూమరేటర్లు, 18 సూపర్ వైజర్లకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందని ప్రతీయొక్క ఎన్యూమరేటర్ విషయసేకరణకు మీ ఇంటి వద్దకు వచ్చినప్పుడు పశువులు ఉన్నా లేకున్నా సమాచారాన్ని తెలియచేసి వారికి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో హిందూపురం యం.పి.డి.ఓ సరస్వతి, బహు విధ పశు వైద్యశాల హిందూపురం డిప్యూటీ డైరెక్టర్ డా. గిరిజ,అసిస్టెంట్ డైరెక్టర్ డా. తిప్పేస్వామి,డా, రాధికా, డి ఈ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పెనుగొండ నియోజకవర్గం క్రికెట్ విజేత సోమందేపల్లి ఎలివేన్స్

### ఆర్థిక సాయం అందించిన మాస్టర్ వీవర్ సిసి హరి



**సోమందేపల్లి టౌన్ అక్టోబర్25 మనంన్యూస్ :** మండల కేంద్రంలో నెల రోజుల నుండి జరిగిన పెనుగొండ నియోజకవర్గం క్రికెట్ టోర్నమెంటు లో శుక్రవారం ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఎస్ సి ఎ ఆధ్వర్యంలోనిర్వహించిన టోర్నమెంట్కు తొగటవీర క్షత్రియ సంఘం అధ్యక్షులు , మాస్టర్ వీవర్ సిసి హరి ఆర్థిక సహాయాన్ని అందించి టోర్నమెంట్ సజావుగా నిర్వహించేందుకు కృషి చేశారు. టోర్నమెంటు ఫైనల్ మ్యాచ్లో శుక్రవారం థలా వర్సెస్ సోమందేపల్లి ఎలెవెన్స్ తలపడ్డాయి,నిర్ణిత 16ఓవర్లలోమొదట బ్యాటింగ్ చేసిన థలా ఎలెవెన్స్ జట్టూ 74 పరుగులకు ఆల్ అవుట్ అయింది. లక్ష్య ఛేధనకు దిగిన సోమందేపల్లి ఎలెవెన్స్ జట్టూ 12.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 75 పరుగులు చేసివిజేతగానిలిచింది.ఈటోర్నికిముఖ్య అతిథులు గా హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్సి నీరుగంటి చంద్ర శేఖర్తో తొగట వీర క్షత్రీయ సంఘం అద్యక్షుడు సిసి హరి హాజరై విజేతలకు, రన్నర్స్ కు కప్పులు అందించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ క్రీడా అభివృద్ధికి దశాబ్దాల కాలంగా వారు చేస్తున్న సేవలను కొనియాడారు. సిసిహరి సామాజిక సేవా దృక్పథం తో ఎన్నో మంచి పనులకు శ్రీకారం చుడుతూ తనదైన శైలిలో చేపడుతున్న ప్రజా ప్రయోగ కార్యక్రమాలను వక్తలు కొనియాడారు. 20 ఏళ్లుగా సి సి హరి చేపట్టిన పలు ఆర్థిక సహాయ సహకారాలను ఈ సందర్భంగా నెమరు చేసుకున్నారు. క్రీడాభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని, జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని క్రీడాకారుల హర్షద్వోనాల మధ్య ప్రకటించారు.ఈ సందర్భంగా మ్యాన్ అఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్, ఉత్తమ బౌలర్, ఉత్తమ బ్యాట్స్మెన్, అంపైర్లకు, సహకారం అందించిన క్రీడా మైదాన పరిశీలకు మెమోటోలను ప్రధానం చేశారు.అనంతరం గెలుపొందిన జట్లకు విన్నర్ రన్నర్ కప్పులను బహుకరిం చారు. కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు జేబీ ఉల్లా, పట్టణ అద్యక్షులు వడ్డి సూరి,సీనియర్ పాత్రికేయులుబోయ శ్రీనివాసులూ,సుధీర్ రెడ్డి,హెూటల్ మహేష్,ఆది,రుక్సానా జువెలర్స్ షాషా,మద్దిలేటి, మనోజ్,ఆనంద్,అఖిల్ తదితరులు పాల్గోన్నారు...



# 21వ అఖిలభారత పశుగణన ప్రారంభం



**బెలుగుప్ప అక్టోబర్ 25 మనంన్యూస్ :** బెలుగుప్ప మండల పరిధిలోని బెలుగుప్ప తాండ గ్రామమునందు 21వ అఖిల భారత పశుగరణ ప్రారంభోత్సవ కార్యక్రమన్ని బెలుగుప్ప సర్పంచ్ శ్రీమతి సాలి బాయ్ గారి భర్త శ్రీ గాంగే నాయక్ గారి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. కళ్యాణదుర్గం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్ గుప్తా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆయా గ్రామాల్లోని ఆ యా ప్రజాప్రతినిధులు, ఎన్యుమరేటర్లు, మీ గ్రామానికి వచ్చినప్పుడు సహకరించి సమాచారం ఇవ్వాలని తద్వారా పశుగణ కార్యక్రమం విజయవంతం చేయాలనివారు రైతులను కోరారు. ఈ కార్యక్రమము ఈరోజు మొదలై ఫిబ్రవరి 28వ తేదీ 2025 వరకు అనగా 4 నెలల పాటు కొనసాగుతుందని వారు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సహాయకులు, వెటర్నరీ అసిస్టెంట్ మరియు తెలుగుదేశం పార్టీ లక్ష్మీబాయి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాలక మండలి సభ్యులుగా అవకాశం కల్పించడం పై హర్షం

### ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు

### నాయి బ్రాహ్మణ రాయలసీమ కన్వీనర్ ధనుంజయ



**బెలుగుప్ప అక్టోబర్ 25 మనంన్యూస్ :** దేవాలయాల పాలక మండలిలో నాయి బ్రాహ్మణ ను లను సభ్యులుగా అవకాశం కల్పించినందుకు హ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ ధనంజయ హర్షం వ్యక్తం చేశారు. నాయి బ్రాహ్మణులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దేవాల యాల పాలకమండలిలో సభ్యులుగా అవకాశం కల్పించడం హర్షించ దగ్గ విషయమని ఆయన అన్నారు. అదేవిధంగా నాయి బ్రాహ్మణులకు అన్ని దేవాలయాల పాలక మండలిలో సభ్యులుగా అవకాశం కల్పించే విధంగా క్యాబినెట్ మీటింగ్లో తీర్మానం చేయటం శుభ పరిణయం అని ఆయన పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి, అదే విధంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారికి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కు నారా లోకేష్కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ ఋషి వర్మ, రామాంజనేయులు, అశోక్, శివానంద, మధు, నాగరాజ, శ్రీనివాసులు,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రెషర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే



**అనంతపురం అక్టోబర్ 25 మనంన్యూస్ :** అనంతపురం నగరం లోని ప్రభుత్వ మెడికల్ కళాశాల నందు శుక్రవారం పోస్ట్ గ్రాడ్యుయేట్ ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబిక లక్ష్మీనారాయణ, స్థానిక శాసన సభ్యుడు దగ్గుబాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి దేనినైనా సాధించాలంటే ఆరోగ్యం ముఖ్యమని, ఆరోగ్యంగా ఉంటే దేనినైనా సాధించవచ్చు అని,అలాంటి ఆరోగ్యానికి సంబంధించిన విద్యను అభ్యసిస్తున్న మీరు బాగా కష్టపడి చదివి ప్రావీణ్యత సాధించాలని, తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకూడదని, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసం నిరంతరం కృషి చేస్తారని, ఆశిస్తున్నామన్నారు. ఇంకా ఈ కార్యక్రమం లో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ , ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్, వైస్ ప్రిన్సిపాల్ , డిపార్టుమెంటు హెడ్స్ పీజీ విద్యార్థులు కలిసి పాల్గొనడం జరిగింది.



## ప్రతి సంవత్సరం దసరా తర్వాత సరిగ్గా 21 రోజుల తర్వాత దీపావళి ఎందుకు వస్తుంది...?



**మడకశిర, అక్టోబర్ 25,మనంన్యూస్:** ప్రతి సంవత్సరం దసరా పండుగ అయిన తర్వాత సరిగ్గా 21రోజుల తర్వాత దీపావళి పండుగ ఎందుకు వస్తుందో తెలుసుకుందాం.మీరు నమ్మకపోతే, క్యాలెండర్‌ను తనిఖీ చేయండి. రామచంద్రుడి సైన్యం శ్రీలంక నుండి కాలినడకన అయోధ్య చేరుకోవడానికి 21 రోజులు (504 గంటలు) పట్టిందని వాల్మీకి మహర్షి రామాయణము లో చెప్పారు.కాబట్టి 504 గంటలను 24 గంటలు విభజించినచో, సమాధానం 21.00 21 రోజులు. నేను ఆశ్చర్యపోయాను. దీనిని ధృవీకరించడానికి, నేను ఉత్సుకతతో గూగుల్ మ్యాప్‌లో శోధించాను. శ్రీలంక నుండి అయోధ్యకు కాలినడకన దూరం 3145 కి.మీ మరియు నడవడానికి తీసుకున్న సమయం 504 గంటలు అని. నేను షాక్ అయ్యాను. ఈ రోజుల్లో గూగుల్ మ్యాప్ పూర్తిగా నమ్మదగినది. సంప్రదాయం ప్రకారం, త్రేతాయుగం నుండి మనము దసరా మరియు దీపావళిని జరుపుకుంటాము.మీరు నన్ను నమ్మకపోతే, గూగుల్ సెర్చ్ చేయండి మరియు ఈ సమాచారాన్ని ఇతరులతో పంచుకోండి. వాల్మీకి మహర్షి రామాయణాన్ని ఎంతో ఖచ్చితత్వంతో రాశాడు. మన హిందూ సంస్కృతి ఎంత గొప్పది. హిందూ సంస్కృతిలో జన్మించినందుకు ప్రతి హిందువు గర్వపడండి.

**సమాచార సేకరణ: కె. సిద్దేశ్ కుమార్ సీనియర్ జర్నలిస్టు**

## హిరే గుంటునూరు శ్రీ ద్యామలాంభదేవికి ప్రత్యేక పూజలు



**అమరాపురం, అక్టోబర్ 25,మనంన్యూస్:** కుంచిటివక్కలిగల ఆరాధ్య దైవ మైన చిత్ర దుర్గ జిల్లా హిరే గుంటునూరు శ్రీ ద్యామ లాంభదేవికిశుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు మంజునాథ్, మను స్వామిలు తెలిపారు. ఉదయం అమ్మవారికి వివిధ అభిషేకములు జరిపితులసిమాలలు,పూలమాలలుతో ప్రత్యేక అలంకరణ చేసి మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదవినియోగం గావిం చారు. దేవాలయం కమిటీసేవాట్రస్టు ఆధ్వ ర్యంలో అన్న దాసోహం చేపట్టారు.ఈప్రాంత భక్తులే కాక, బెంగళూరు, తుమకూరు, శిర, హిరియురు, చళ్ళకెర, పావగడ, అమరాపురం తదితర ప్రాంతాలకుచెందినభక్తులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు వాల్మీకి స్కూల్ విద్యార్థి ఎంపిక



**కదిరి అక్టోబర్25 మనంన్యూస్:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 (బాయ్స్) ఆధ్వర్యంలో ఈనెల 21 నుండి 23 వరకు జరిగినటువంటి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు కదిరి వాల్మీకి స్కూల్ లో పదవ తరగతి చదువుతున్నపి. భానుతేజ ఎంపిక య్యాడు. ఈ విద్యార్థి నవంబర్ 6 నుండి 10వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్‌లో జరిగేటటువంటి జాతీయస్థాయి క్రీడా పోటీలలో పాల్గొన్నారు. ఈ విద్యార్థి ఎంపిక పట్ల వాల్మీకి స్కూల్ యాజమాన్యం పి. పవన్ కుమార్ రెడ్డి , మరియు కరస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి , ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థి ని మరియు వ్యాయామ ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

# వినికిడి సమస్య పిల్లలకు ప్రత్యేక వైద్య శిబిరం

**హిందూపురం టౌన్ అక్టోబర్ 25 మనంన్యూస్** : స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. బి లింగన్న ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక త్వరిత చికిత్స కేంద్రం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నందు దయాల్ శ్రవణ ఫౌండేషన్ మరియు జాతీయ వినికిడి లోప నిర్మూలన నియంత్రణ కార్యక్రమం -నేషనల్ హెల్త్ మిషన్ సంయుక్తంగా వినికిడి లోప సమస్య గల పిల్లలకు ప్రత్యేక స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంపునకు జిల్లాలోని పలు గ్రామాల నుండి వినికిడి సమస్యలతో వచ్చిన 0-19 యేళ్ళ పిల్లలకు మరియు పెద్దలకు మెడికల్ క్యాంపునందు 85 మంది రిజిస్ట్రేషన్ చేయించుకోగా స్పెషలిస్ట్ డాక్టర్లచే స్క్రీనింగ్ పరీక్షల అనంతరం, వినికిడి పరికరాలు అవసరమని నిర్ధారించారు. అందులో పిల్లలు 77 ,పెద్దలు 8 మంది ఉన్నారు.ఈ క్యాంపునకు విచ్చేసిన పిల్లలకు మరియు వారి తల్లిదండ్రులకు వినికిడి సమస్యలపై పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. వినికిడి యంత్రాలు అవసరమైన వారందరికీ త్వరలోనే అందజేస్తామని దీన్ దయాల్ సొసైటీ స్టేట్ చైర్మన్ ఆర్ .రామాంజనేయులు, కోఆర్డినేటర్ పవన్ తెలిపారు .ఈ కార్యక్రమంలో డా డేవిడ్ రాజు సిఎస్ఆర్ఎం వో డా.నివేదిత, ప్రొగ్రామ్ ఆఫీసర్ ఆర్‌బిఎస్‌కె, డా రాజేష్, ఈఎన్‌టి , డా కీర్తి, చిన్న పిల్లల వైద్యులు , డా అపర్ణ, దంత వైద్యులు ,ఆడియాలజిస్ట్ గీత, మేనేజర్ డి రజిత, మరియు డిఈఐసి సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.



# సైబర్ క్రైమ్ పట్ల యువత విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**- విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎఎస్ఐ రామాంజినేయులు**



**అమరాపురం, అక్టోబర్ 25,మనంన్యూస్:** సైబర్ క్రైం పట్ల యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అమరాపురం పోలీసు స్టేషన్ ఎఎస్ఐ రామాంజినేయులు తెలిపారు. పోలీసు అమరవీరుల స్మారక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని బసవనపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైం పట్ల ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ క్రైమ్ అరికట్టడంలో యువత, విద్యార్థులు ఎలా అప్రమత్తంగా ఉండాలి,వారి భారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు అంశాలను విద్యార్థులకు ఆయన స్పష్టంగా వివరించారు.ఫోన్ కు అపరిచిత వ్యక్తుల ద్వారా ఫోన్ కాల్, వాట్సాప్ ద్వారా ఎటువంటి కాల్స్ వచ్చిన అలాంటి సమయంలో జాగ్రత్త పాటించాలన్నారు. మనతో పాటు మన కుటుంబ సభ్యులుగాని, ఇంటి పక్కన వారుగాని అప్రమత్తల నుండి సురక్షంగా ఉండే విధంగా కృషి చేసేందుకు యువత, విద్యార్థులు పాత్ర చాలా అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,పోలీసు సిబ్బంది, హోం గార్డులు విద్యార్థులు పాల్గొన్నారు.

# టిడిపి పట్టణ అధ్యక్షులు వాల్మీకి మనోహర్ మృతి

**- కుడి భుజం కోల్పోయిన మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి**

**మడకశిర, అక్టోబర్ 25, మనంన్యూస్:** తెలుగుదేశం పార్టీ మడకశిర పట్టణ అధ్యక్షులు వాల్మీకి మనోహర్ గుండెపోటుకు గురై అకాలంగా మరణించిన విషయం తెల్సిందే. మనోహర్ మృతి తో మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి తీవ్ర మనోవేదనకు గురి కావడంతో పాటు కుడి భుజం కోల్పోయినంత బాధలో ఉన్నారు. మృతుడు తిప్పేస్వామికి చేదోడు వాదోడుగా అతని కుటుంబ సభ్యుడిగా, నమ్మిన బంటుగా ఉంటూ ఆకస్మాత్తుగా మరణించడంతో ఇంచార్జీ తిప్పేస్వామికి కుడిభుజం కోల్పోయినంత బాధలో ఉన్నారు. మనోహర్ గుండెపోటుకు గురైన తక్షణమే మెరుగైన వైద్య చికిత్స కోసం బెంగళూరు ఆస్పత్రికి తరలించడంతో పాటు తనవంతు బాధ్యతగా తక్షణ సహాయంగా రూ 2 లక్షలు ఆర్థిక సహాయం అందించిన విషయం తెల్సిందే. అస్పత్రిలో చికిత్స పొందుతూ మృత్యువుతో పోరడుతూ దురదృష్టవసాత్ మరణించడం మృతుని కుటుంబ సభ్యులతో పాటు తిప్పేస్వామి కుటుంబం తెరుకోలేని పరిస్థితి.మృతునికి ఒక కుమారుడు ఇంటర్ రెండవ సంవత్సరం, ఒక కుమార్తె 10వ తరగతి చదుకుంటున్నారు. భార్యతో పాటు మృతునికి ఒక సోదరుడు ఉన్నారు.ఇంటి పెద్ద దిక్కుగా ఉన్న మనోహర్‌మరణిం చడంతో ఆ కుటుంబం బాధలు అంతాఇంతాకాదు.మాజీ ఎమ్మెల్సీకి కుడి భుజంగా ఉన్న మనోహర్ అకాల మృతి చెందడంతో తెలుగుదేశం పార్టీలో చురుకైన యువనాయకుడిగా, ప్రస్తుత పట్టణ అధ్యక్షులుగా పార్టీ కోసం నిరంతరం పాటుపడిన వాల్మీకి మనోహర్ కుటుంబానికి ఎమ్మెల్యే ఎంఎస్ రాజుతో పాటు ఇంచార్జీ తిప్పేస్వామిలు మృతుని కుటుంబానికి అన్నివిధాలుగా అండదండలు అందిస్తూ ఆర్థికంగా, పార్టీ అధిష్టానం చేయూతనిచ్చి మృతుని కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంధువులు కోరారు.



## పశుగణన పోస్టర్లు విడుదల...



**గార్లదిన్నె అక్టోబర్ 25 మనంన్యూస్ :** మండల వ్యాప్తంగా పశుగణన కార్యక్రమాన్ని మండల పశువైద్యాధికారి రమేశ్ తెలిపారు . మండల కేంద్రంలో 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమాన్ని 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. శుక్రవారం పశు గుణ పోస్టర్లను మండల పశువైద్యాధికారి రమేశ్, ఎంపీడీవో యోగానంద రెడ్డి, ఏపీవో నాంచారమ్మ విడుదల చేశారు. ఈసందర్భంగా మండల పశువైద్యాధికారి రమేశ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి , ప్రతి ఇంటిలో, ఆ ఇంటి యజమానుడు) యజమానులకు ఉన్న పశు సంపద పశు సంబద ఉత్పాదక పరికరాలు అనగా చాఫికట్టర్, మిల్కింగ్ మిషన్, మొదలగు వాటికి సంబందించిన వివరాలను ఆన్ లైన్ నందు నమోదు చేస్తారు. కావున గ్రామంలో వున్నా ప్రతి కుటుంబ యజమాని తమ వద్ద, వున్నా ఏశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ళు, కందరాలు పెంపుడు కుక్కలు పశుసంపద ఉత్పాదకాలు / పరికరాల వివరాలు సంబంధించిన సమాచారాన్ని ఇచ్చి సహకరించాలని ఆయన కోరారు.

## గర్భిణీ స్త్రీలకు ఉచిత భోజనం కార్యక్రమం

**గుత్తి ,అక్టోబర్ 25, మనంన్యూస్:** గుత్తి మున్సిపాలిటీ లోని ప్రభుత్వ హాస్పిటల్ నందు గర్భిణీ స్త్రీలకు గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తల్లి శారదమ్మ ,గుమ్మనూరు నారాయణస్వామి భార్య త్రివేణి జ్ఞాపకార్తకంగా ప్రతి శుక్రవారం గుత్తి పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి నందు గర్భిణీ స్త్రీలకు ఉచిత భోజనం కార్యక్రమం నిర్వహిస్తున్నారు కావున ఈ శుక్రవారం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వన్నెదొడ్డి శ్రీనివాస్ యాదవ్ గుత్తిప్రభుత్వాసుపత్రినందుగర్భిణీ స్త్రీలకు ఉచిత పోషకా భోజనం అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాంసోదరుడు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ చేతుల మీదుగా గర్భిణీ స్త్రీలకు ఉచిత భోజనం ఆహారాన్ని అందజేశారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీనాయకులుబిజెపికార్యకర్తలుజనసేన సైనికులు పాల్గొన్నారు.



# కోలాహలంగా ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి జన్మ దినోత్సవ వేడుకలు




**బళ్ళారి, అక్టోబర్ 25, మనంన్యూస్ ప్రతినిధి :** యువ నాయకుడు, బళ్లారి నగర శాసనసభ్యుడు, నారా భరత్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు నగరంలోని వివిధ ప్రాంతాల్లో కోలాహలంగా కొనసాగాయి. నగర ఆరాధ్య దేవత కనకదుర్గమ్మ దేవస్థానానికి ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి వెళ్లివిశేష పూజలను నిర్వహించారు. పార్టీకార్యకర్తలు, అభిమానులు, మధ్యలో ఉదయం నుండి సాయంత్రం దాకా బర్త్డే వేడుకలు జరిగాయి. ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో ప్రజలు తండోపతండాలుగా విచ్చేసి తమ నాయకుడు నారా భరత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. బర్త్డే కేక్ కట్ భరత్ రెడ్డి చేయగా అభిమానులు కేక్ ను తినిపించారు. అనంతరం సిటీ కార్పొరేషన్ లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఏపీఎంసీ, శ్రీరాంపురం కాలనీ, లలో అన్నదాన కార్యక్రమాన్ని ఎన్ బి ఆర్ అసోసియేషన్ తరపున నిర్వహించారు. కార్యక్రమాలలో పార్టీ నాయకులు అభిమానులు నారా భరత్ రెడ్డి కి మోతీ సర్కిల్ వద్ద గజమాలను వేసి పొలాలంగా ఊరేగింపును చేపట్టారు. ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతోఎదిగినతాను ప్రజలకు అవసరమయ్యేసంక్షేమఅభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టేందుకు శ్రమిస్తానని తెలిపారు. కార్యక్రమాలలో చడ్డీ కార్పొరేషన్ కార్పొరేటర్లు, మించు శ్రీనివాస్, బోయపాటి విష్ణు, ఎం రామాంజనేయులు, పేరం వివేక్ లతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ హెగడే, బుడా మెంబర్ ప్రేమ్, వన్నూరు స్వామి, లతో పాటు వేలాది మంది ప్రజలు కార్యక్రమాలలో పాల్గొన్నారు.



# సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా జాగ్రత్త పడాలి

జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం అక్టోబర్ 25 మనం న్యూస్ ప్రతినిధి :** సైబర్ నేరగాళ్ళ వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్.పి. జగదీష్ విజ్ఞప్తి చేశారు. పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర, తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని పాల్పడే సైబర్ నేరాలను అరికట్టడంలో అందరి పాత్ర ఉందన్నారు. మంచి సమాజం నిర్మించడంలో విద్యార్థుల, యువత పాత్ర కీలకమైందన్నారు. క్రమశిక్షణతో చదవడమేకాకుండాసత్ప్రవర్తనతోతల్లిదండ్రులఆశయాలకు చేరువ కావాలన్నారు. చెడును దూరం చేసుకుని మంచికి బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, త్రీటౌన్ సి.ఐ శాంతిలాల్ , ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్ , ఆనంద్, లక్ష్మినారాయణ, ఆర్ఎస్ ఐ లు మగ్బూల్, జాఫర్, రమేష్ నాయక్ లతో పాటు నగరంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంఐడిహెచ్ కింద పండ్ల తోటలో విస్తరణ

కళ్యాణదుర్గం ఉద్యానవన శాఖ అధికారి కృష్ణ తేజ



**బెలుగుప్ప అక్టోబర్ 25 మనంన్యూస్ :** సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద పండ్ల తోటల విస్తీరణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కళ్యాణదుర్గం ఉద్యానవన శాఖ అధికారి కృష్ణ తేజ తెలిపారు. మండల పరిధిలోని గంగవరం గ్రామంలో 2024-25 సంవత్సరానికి సంబంధించి పండ్ల తోటల విస్తీర్ణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. కొత్త పండ్ల తోటలో విస్తీరణ కింద దానిమ్మ, అరటి, బొప్పాయి, అదేవిధంగా విడిపూల సాగు ,హైబ్రిడ్ బంతిపూలు, హైబ్రిడ్ చామంతి, లిల్లీ, కనకాంబరం, అదేవిధంగా రాష్ట్ర కృషి వికాస్ యోజన ద్వారా హైబ్రిడ్ విజిటబుల్ సీడ్స్ కింద బుల్లి బెండ వంగ ఇతర హైబ్రిడ్ కూరగాయలుసాగుచేసేవాళ్లఎవరైతే ఉంటారో వారికి హెక్టారుకు 3000 రూపాయలు, అదేవిధంగా ప్యాక్ హౌస్ ఫారం పండు, కమ్యూనిటీ ఫారం పాండ్లు కు 40 నుంచి 50% సబ్సిడీతో అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అంతేగాక తైవాన్స్ పేర్లు కూడా అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు ప్రాధాన్యత ఉంటుందని కావలసినవారు గ్రామస్థాయిలో ఉన్న రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని ఆయన తెలిపారు. ఏ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# పశు జాతుల వారీగా గణన ప్రక్రియ



- 16 రకాల పెంపుడు జంతువుల సమాచారం
- ప్రతి కుటుంబాన్ని సందర్శించండి
- ఇంటి తలుపుకు స్టిక్కర్ వేయండి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, అక్టోబర్ 25 ( కలెక్టరేట్) మనం న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఇంటిలో ఉన్న పశుగణనను క్షుణ్ణంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ స్పష్టం చేశారు. 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమం అనంతపురం జిల్లాలో శుక్రవారం నుంచి ప్రారంభమైన సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో 21 వ అఖిలభారత పశుగణనకు సంబంధించిన గోడపత్రాలు, బ్రోచర్లు, స్టిక్కర్లు, సూచన పుస్తకాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. భారత దేశమంతా 21వ అఖిలభారత పశుగణన, ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం అక్టోబర్ 25 నుంచి 2025 ఫిబ్రవరి 28 తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలన్నారు. జిల్లాలో 6.20 లక్షల కుటుంబాలు ఉన్నట్లు అంచనా వేశామన్నారు. పట్టణ ప్రాంతాలలో 3వేల ఇండ్లకు, గ్రామీణ ప్రాంతాలలో 2వేల ఇండ్లకు ఒక ఇనుమేరేటర్ను నియమించడం జరిగిందని, జిల్లాలోని 31 మండలాలలో 493 పల్లెలలోని ప్రతి కుటుంబాన్ని సందర్శించి పశుగణన చేపట్టేందుకు అధికారులు సిబ్బంది అన్ని చర్యలు తీసు కోవాలన్నారు. పశు గణనలో భాగంగా గణన ప్రక్రియ పూర్తయినట్లు చిహ్నంగా ప్రతి ఇంటి ముందు తలుపు కుడి ఎగువ మూలలో స్టిక్కర్లు అతికించాలని తెలిపారు. ఈ పశుగణన ద్వారా పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలతోపాటు వివిధ రకాల కోళ్ళు పక్షులతో సహా 16 రకాల పెంపుడు జంతువులపై జాతుల వారీగా సమాచారాన్ని సేకరిస్తారన్నారు. ఈ గణన ప్రక్రియ పశు సంవర్ధక రంగంపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధికి తోడ్పడేలా కార్యక్రమాల రూపకల్పనకు ఉపకరిసస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డిడి రమేష్ రెడ్డి, ఏడీలు శ్రీలక్ష్మి రాధిక, వి.ఎల్. ఓ రంగారెడ్డి, పశు సంవర్ధకశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వంకలను ఆక్రమించిన వారికి నోటీసులు ఇవ్వండి

అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం అక్టోబర్ 25 మనంన్యూస్ ప్రతినిధి :** అనంతపురం నగరంలో వాగులు, వంకలను ఆక్రమించిన వారికి వెంటనే నోటీసులు ఇవ్వాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్లో మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. నగరంలో ఇకపై గుంతల రోడ్లు, చెత్తాచెదారం కనిపించకూడదన్నారు. ముఖ్యంగా వంకలను ఆక్రమించి ఇళ్ళు, భవనాలు నిర్మించుకున్నవారికి వెంటనే నోటీసులు ఇవ్వాలన్నారు. ఇటువంటి ఆక్రమణల వల్లనే ఇళ్లలోకి వర్షపు నీరు వస్తోందన్నారు. అలాగే మున్సిపల్ ఓపెన్ సైట్స్ అక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బీసీ భవన్, కాపు భవన్ల కోసం స్థల సేకరణ చేయాలన్నారు. నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దడంలో మునిసిపల్ అధికారుల పాత్ర చాలా కీలకమన్నారు. అధికారులకు ఏ సమస్య ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు.

# ఎల్పిజి గ్యాస్ సిలిండర్ల అక్రమ వాడకంపై విజిలెన్సు విస్తృత దాడులు



**అనంతపురం అక్టోబర్ 25 మనంన్యూస్ప్రతినిధి :** ఎల్పిజి గ్యాస్ సిలెండర్ల అక్రమ వాడకంపై శుక్రవారం నగరంలో విజిలెన్స్ అధికారులు విస్తృత దాడులు చేశారు. అనంతపురము ప్రాంతీయ నిఘా అమలు అధికారి వై.బి.ప్రసాద్ ఆదేశాల మేరకు జీసస్ నగర్ లోని హర్ష ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇంటికి వాడవలసిన గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తుండడాన్ని గుర్తించారు. ఎల్.పి.జి నిబంధనలకు విరుద్ధంగా డోమెస్టిక్ సిలెండర్లను వాడుతుండడంతో తనిఖీ అధికారులు హెూటల్ నిర్వాహకులపై ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించినందుకు మొత్తం 3 డోమెస్టిక్ సిలిండర్లను జప్తు చేసారు. అంతేకాక హెూటల్ యజమానిపై 1955 సెక్షన్ 6ఎ క్రింద కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో విజిలెన్స్ ఎస్.ఐ పనీంద్రనాథ్ రెడ్డి, ఏ.ఓ. వాసుప్రకాష్, డి.సి.టి.ఓ సురేష్ కుమార్, వి.ఆర్.ఓ నరేష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# నివాసాల నడుమ శుభ్రంగా ఉంచుకోవాలి

**రాప్తాడు, అక్టోబర్ 24, మనంన్యూస్ :** గ్రామాలలోని ప్రజలందరూ నివాసాలనడుమశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి శివకృష్ణ,జిల్లా మలేరియా అధికారి ఓబులు సూచించారు. చిన్మయ నగర్ కళాకారుల కాలనీ దండోరా కాలనీ లో బ్లీచింగ్ పౌడర్, క్రిమిసంహారక మందులు, దోమలు నివారణకు చర్యలు తీసుకున్నారు. స్థానిక ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ప్రజలు నీరు కాచుకొని చల్లార్చిన తరవాత తాగవలయునను అని, జ్వరాల బారిన పడకుండా దోమ తెరలు వాడవలని తెలియచేసారు. ఈకార్యక్రమములోఅసిస్టెంట్మలేరియాఆఫీసర్ సత్యనారాయణ,మలేరియాసబ్ యూనిట్ ఆఫీసర్ మద్దయ్య,సూపర్వైజర్ లు నరసింహ, శ్రీధర్, నూర్భాష,హెల్త్ అసిస్టెంట్ డేవిడ్, ఏఎన్ఎం చంద్రకళ పాల్గొన్నారు.



# రెవెన్యూ అధికారుల అండదండలతో వీఆర్ఏ ఆటలు



**సింగనమల అక్టోబర్ 25 మనంన్యూస్ :** సింగనమల మండల పరిధిలో శివపురం గ్రామం చక్రాయిపేట గ్రామ పొలం సర్వే నంబర్ 531 లో రెండు ఎకరాల 17 సెంట్లు భూమి కలదు. ఈ భూమి శివపురం గ్రామానికి చెందిన తలారి తిరుపాలు సంబంధించిన భూమి అయితే ఈ భూమిని శివపురం గ్రామానికి చెందిన 17 మంది వారికి కావాల్సినంత ఒక్కొక్కరు నలుగురు ఐదు ఆరు ఏడు సెంట్ల భూమిని కొనుక్కొని అగ్రిమెంట్ చేయించుకుని ప్రభుత్వం పక్క గృహాలు కూడా నిర్మించుకున్నారు ఇలాంటి భూమిని రెవెన్యూ అధికారుల అండదండలతో బండమీద పల్లి గ్రామానికి చెందిన వి ఆర్ ఏ ఓబులపతి అదును చూసి భార్య మన్యపాకుల లక్ష్మి పేరు మీద సర్వే నంబర్ 531 ఒకటో లెటర్లో రెండు ఎకరాల 17 సెంట్లు అందులో స్మశానం కూడా వదలకుండా పట్టా పాస్ బుక్కులు చేయించుకొని బ్యాంకులో రుణం పొంది అర్హులైన లబ్ధిదారులను మోసం చేసిన ఘనుడు వీఆర్ఏ ఓబుల్ పతి మమ్మల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని శివపురం దళితులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు గత రెండు సంవత్సరాల నుండి ఈ విషయం స్థానిక తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లిన మాకు ఇంతవరకు న్యాయం జరగలేదని దళితులు వాపోయారు ఓబుల్ పతి మా ఇంటి మీదికి వస్తున్నాడని ఇప్పటికైనా అధికారులు వీఆర్ఏ ఓబులపతిని సస్పెండ్ చేసి చర్యలు తీసుకోమని మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు నారాయణస్వామి సన్నాగప్ప చంద్ర చిన్న ఎర్రప్ప శివయ్య నగేష్ రామంజి బాల నాగన్న కిష్టయ్య రామాంజనేయులు బాల కుల్లాయప్పచిన్నపెద్దన్నఎర్నాగప్పచిన్న నల్లప్ప పెద్దన్న తదితరులు పాల్గొన్నారు

# నేటినుంచి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభం

– ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర, అక్టోబర్ 25,మనంన్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు నేడు శనివారం నుంచి టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిం చనున్నట్లు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, పార్టీ ప్రతినిధులు, ఐటిడిపి, సోషల్ మీడియా కన్వీనర్లు, పార్టీ అనుబంధ నాయకులు,పార్టీ శ్రేణులు నియో జక వర్గంలోని గ్రామ గ్రామాన ఇంటింటా వెళ్లి పార్టీ సభ్యత్వ నమోదునువిజయవంతం చేయాలనన్నారు. రికార్డు స్థాయిలో సభ్యత నమోదు చేయించిపార్టీకార్యకర్తల సంక్షేమానికిచేయూతనిద్దామనిఆయనపిలునిచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్నిజయప్రదంచేసిప్రభుత్వసంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలను చేరుద్దామని ఎమ్మెల్యే రోజు కోరారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఆలూరు సాంబశివారెడ్డి

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 25, మనంన్యూస్ :** యల్లనూరు మండల కేంద్రంలోని అచ్చుకట్ల వీధిలో నివాసముంటున్న మాజీ ఉప సర్పంచ్ గౌస్ బీ(80) అనారోగ్యంతో గత కొద్ది రోజుల క్రితం మృతి చెందారు.విషయం తెలుసుకున్న అనంతపురం వైఎస్ఆర్సిపి నేత ఆలూరు సాంబశివా రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులతో కలసి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబ సభ్యులకు భరోసాని కల్పించారు.



# ప్రెస్ క్లబ్ నిర్మాణానికి విరాళం



**లేపాక్షి అక్టోబర్ 25 మనంన్యూస్ :** స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణంలో నూతనంగా నిర్మిస్తున్న లేపాక్షి దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి జనసేన మండల సీనియర్ నాయకుడు బిసల మానంపల్లి లోకేష్ 50వేల 116 రూపాయల విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు. నిర్మాణ సమయంలోను తమ వంతు సహాయ సహకారాలతో పాటు పార్టీ సహాయ సహకారాలుఅందిస్తుందని లోకేష్ తెలిపారు. అనంతరం సీనియర్ పాత్రికేయ సభ్యులు లోకేష్ ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# ప్రజల మెప్పు పొందే వారే నిజమైన కళాకారులు



**ధర్మవరం అక్టోబర్ 25 మనంన్యూస్ :** ప్రజల వద్ద మెప్పు పొందే వారే నిజమైన కళాకారులని శ్రీ లలిత నాట్య కళానికేతన్ నాట్య గురువులు బాబు బాలాజీ, కమలా బాలాజీ, రామలాలిత్యలుతెలిపారు.శుక్రవారం అంతర్జాతీయ కళాకారుల దినోత్స వం సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు తమ అలసటను,బాధను మరిపించి, అందరిలో ఉత్సాహం, ఉల్లాసం, సంతోషం కలిగించేవే కళలని పేర్కొన్నారు. ఎటువంటి కళలను నేర్చుకొని,ప్రదర్శించి,తమ ప్రతిభతో అందరి మెప్పును పొం దాలని వారే నిజమైన కళాకారులన్నారు.కళలు సాధనతో మాత్రమే రావని,అవి దైవ దత్త మైనవని,భగవంతుని అనుగ్రహంతో వచ్చేవన్నారు. కనుకనే కళాకారులు అందరితో గౌరవించ బడుతున్నారన్నారు. ఎంతో కృషి, సాధన, ఏకాగ్రత, కష్టం అన్నీ కలగలిపితే కళాకారులుగా గుర్తింపు వస్తుందన్నారు.ఏ కళలో నైనా రాణించాలంటే అంతా సులభం కాదని,ఎన్నో బాధలకు, ఒడిదుడుకులకు, ఓర్చుకొని,ఓపికతో కళల్లో విజయం సాధించాలన్నారు. అటువంటి కళాకారులందరికి ప్రపంచ కళాకారుల దినోత్సవ సంధర్భంగా హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.

# 21వ అఖిల భారత పశు గణన పోస్టర్ విడుదల చేసిన పశుసంవర్ధక శాఖ వైద్యులు



**లేపాక్షి అక్టోబర్25 మనంన్యూస్ :** స్థానిక పశుసంవర్ధక శాఖ పశు వైద్య కేంద్రం ఆవరణంలో డాక్టర్లు కిశోర్,హేమలత,జయశ్రీ లు 21వ అఖిల భారత పశు గణన పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లేపాక్షి మండల టీడీపీ కన్వీనర్ జయప్ప,మాజీ ఎంపీపీ అనంద్ కుమార్ లను కోరుచు వారి చేతుల మీద పోస్టర్లను విడుదల చేయించిన పశు వైద్యులు. పశుగణన కార్యక్రమం అక్టోబర్25వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ 2025వరుకు జరుగును అని పశు వైద్యులు డాక్టర్ కిశోర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక వైద్య సిబ్బంది, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ క్షేత్ర స్థాయి సహాయకులు పాల్గొన్నారు.

# తాడిమర్రి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కృష్ణవేణి



**ధర్మవరం అక్టోబర్ 25 మనంన్యూస్ :** ధర్మవరం నియోజకవర్గం పరిధి లోని తాడిమర్రి పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా నియమి తులైన ఎన్.కృష్ణవేణి శుక్రవారం పదవీ బాధ్య తలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనం తరం ఎస్ఐ మీడియాతో మాట్లాడారు. మం డలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరినైనా ఎంతటి వారినైనా ఉపేక్షించే పరిస్థితి లేదని హెచ్చరించారు. అక్రమ మద్యం, రవాణాపై ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు ఆమె తెలిపారు. గ్రామాలు ప్రశాంతంగా ఉండడానికి చర్యలు చేపడతామన్నారు.

# నేడు జనసేన ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం

**లేపాక్షి ,అక్టోబర్ 25 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని ఓరియంటల్ ఉన్నతపాఠశాలఆవరణంలోజనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు లేపాక్షి మండల జనసేన నాయకుడులోకేష్తెలిపారు.శనివారంఉదయంఈ శిబిరాన్ని మండల ంలోని ప్రజలందరూసద్వినియోగంచేసుకోవాలనితెలిపారు.శిబిరానికి వచ్చే ప్రజలు తమవెంటఆధార్కార్డుజిరాక్స్తీసుకురావాలని.ఏమైనా సమస్యలు ఉంటే చికి త్సకోసంఉన్నతఆసుపత్రులకుతరలించడంజరుగుతుందనిఆయన తెలిపారు.

# నేడు సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

కదిరి నియోజకవర్గం మొదటి స్థానంలో నిలుపుదాం – కదిరి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ పిలుపు

**కదిరి అక్టోబర్ 25 మనంన్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వం నమోదు కార్యక్రమం నేటి నుంచి ప్రారంభం అవుతున్న శుభ సందర్భంగా రేపు ఉదయం 10 గంటలకు కదిరి మున్సిపాలిటీ ఆఫీస్ ఎదురుగా ఉన్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించి కదిరి నియోజ కవర్గం వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎక్కువ సభ్యత్వాలు నమోదు చేసి కదిరి నియోజకవర్గం రాష్ట్రంలోని మొదటి స్థానంలో నిలిపి కందికుంట వెంకట ప్రసాద్ అన్నను మొదటి స్థానంలో చేర్చాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి కదిరి నియోజవర్గ టౌన్ పార్టీ అధ్యక్షులు/ డివిజన్, వార్డు అధ్యక్షులు /పట్టణ వార్డు కౌన్సిలర్లు, వార్డ్ ఇంచార్జ్ లు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు/అన్ని అనుబంధ సంస్థ విభాగాల నాయకులు/మహిళ నాయకులు ఇతర పదవుల్లో ఉన్న నాయకులు టిడిపి కుటుంబ సభ్యులు అందరూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా మరి మరి కోరుచున్నాము.

# భర్తకోసం భార్య నిరసన దీక్ష



**పెనుకొండ అక్టోబర్ 25 మనంన్యూస్ :** ప్రేమించే పెళ్లి చేసుకుని తదనంతరం పెద్దలను ఒప్పించి వివాహ చేసుకొని ఐదు నెలలకి భార్యను వదిలివేయడంతో భార్య భర్త కోసం భర్త ఇంటిముందు నిరసన దీక్ష చేపట్టిన సంఘట ఇది. పూర్వపరాలు ఇలా ఉన్నాయి.గోరంట్లకు చెందిన అనిల్ కుమార్ పెనుకొండ మండలం ఆడదాకుల పల్లికి చెందిన మీనాక్షిలు ప్రేమించుకుని ఐదు నెల క్రితంవివాహంచేసుకున్నారు. తదనంతరం కొద్దిగా పెద్దలను ఒప్పించి వారి సమక్షంలో కదిరి లక్ష్మీనర సింహస్వామి ఆలయంలో వివాహం చేసుకున్నారు అయితే ఐదు నెలలు గడవకనే అనిల్ మీనాక్షిని వదిలి బెంగళూరు వెళ్ళిపోయారు. దీనితో తన భర్తను తన వద్దకు పంపాలని మీనాక్షి, అడదాకల పల్లి గ్రామంలోని భర్త ఇంటి ముందు శుక్రవారం బంధువులతోకలిసినిరసనదీక్ష చేపట్టింది. బాధ్యత రాలుమీనాక్షికథనంమేరకువివాహమైన తదనంత రం 15 రోజులు తన భర్త తనతో కాపురంచేశా డని,తదనంతరం నన్ను వదిలించు కోవాలని పథకం ప్రకారం తన మామ అంజనప్ప అత్త తన భర్తను దాచి ఉంచుతూ తన వద్దకు రాకుండా చేస్తున్నారనిఅమేవాపోయారు గత మూడునెలలుగా తనభర్తకోసం తను అన్ని విధాలు గా ప్రయత్నాలు చేస్తున్నానన్నారు ఇటీవల ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీ మేడంకు వినతి పత్రం అంద జేశానన్నారు.స్పందించినపోలీసులు గోరంట్ల పోలీ స్ స్టేషన్‌కుతనమామఅంజనప్పను పిలిపించి అనిల్ కుమార్ పిలిపిం చాలని ఆదేశించారన్నారు. అయి నప్పటికీతమఅత్తమామలునా భర్తను పిలిపిం చడంలేదన్నారుఅనిల్ కు వేరే వివాహం చేయాలని ప్రయత్నాలుచేస్తున్నారన్నారనితనకుపోలీసులు తగి నన్యాయంచేయకపోవడంతోనిరసన దీక్షకు బైఠా యించాననన్నారు.తాముతన భర్త ఇంటి ముం దుకు రాగానే తన అత్తమామలు ఇంటికితాళం వేసుకొని వెళ్లిపోయారనిఆమెమీడియాముందు వాపోయింది.

## బిజెపి నాయకుడిని సన్మానించిన దళిత సంఘాల నాయకులు



**పెనుకొండ అక్టోబర్ 25 మనంన్యూస్ :** పెనుకొండ నియోజకవర్గ భారతీయ జనతాపార్టీ సభ్యత్వ ఇంచార్జ్ ,త్రిపుర రిసార్ట్ యజమాని గోపీనాథ్ (ఆస్ట్రేలియా) ను స్థానిక దళిత సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు.పట్టణం సమీపంలోని షీఫారం వద్ద వెలసిన త్రిపుర రిసార్ట్లో ఆయనను ఎమ్మార్పీఎస్, పలు దళిత సంఘాలు శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు.ఆయనగత కొన్నేళ్లగా పలు సామాజిక కార్యక్రమాలలో పాల్గొని శక్తి వంచన లేకుండా పేదల సంక్షేమానికి కృషి చేయడం పట్ల ఆయనను అభినందించారు.కార్యక్రమంలోదళితసంఘాల నాయకులు రామాంజ నేయులు,నరసింహులు,బాబయ్య,చలపతి,సుధాకర్,నారాయణలు పాల్గొన్నారు.



కళ్యాణ్‌దుర్గం సెప్టెంబర్ 25 ప్రతినిధి మనంన్యూస్ :
అనంతపురం పట్టణంలో కళాకారుల కాలనీలోని వరద బాధితులకు రేమా చర్చ్ పాస్టర్ మనసే ఆధ్వర్యంలో రేమా చర్చ్ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాస్టర్ జి ఆర్ ఆనంద్ ప్రభుత్వ ఆసుపత్రి స్టాఫ్ నర్స్ శ్రీమతి ప్రసన్న స్థానిక టిడిపి సీనియర్ నాయకుడు శ్రీనివాసులు వీరందరూ చేతుల మీదుగా కళాకారుల కాలనీలో వరద బాధితులకు బెడ్ షీట్లు పరుపులు కూరగాయలు ముడి సరుకులు అందించడం జరిగింది కళాకారుల కాలనీ వరద బాధితులు మాట్లాడుతూ రేమా చర్చ్ పాస్టర్ మనసే మందరికి మంచి భోజనం పెట్టి ఇంటికి కావాల్సినవన్నీ సహాయం చేశారని వాపోయారు ఈ కార్యక్రమంలో కళాకారుల కాలనీవాసులు వరద బాధితులు పాల్గొన్నారు.

## పెన్నహెూబిలం ఆలయ కానుకలు లెక్కింపు

**ఉరవకొండ, అక్టోబర్ 25, మనంన్యూస్:** పెన్నహెూబిలం లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలోఆరు శాశ్వత హుండీల ద్వారా భక్తులు సమర్పించిన కానుకులనుశుక్రవారంఆలయఅధికారుల సమక్షంలో లెక్కించారు. పర్యవేక్షణ అధికారి, ఆలయ ఇన్స్పెక్టర్ వన్నూరుస్వామి, ఆలయ కార్యనిర్వహణ అధికారి రమేష్పర్యవేక్షణలోజరిగినహుండిలెక్కింపులో4నెలల 24 రోజులకు సంబంధించి రూ. 29,70,873 లక్షల ఆదాయం వచ్చింది. కానుకల లెక్కింపులో ఆలయ సిబ్బంది , గుంతకల్లు శ్రీహనుమాన్ సేవా సమతి వారు పాల్గొన్నారు.



# మెగా జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్

- తరలివచ్చిన పలు కంపెనీలు - వేల మంది నిరుద్యోగులు హాజరు - నియమ నిబద్ధతతో ఇంటర్వ్యూల నియామకం
- జాబ్ వస్తే కంపెనీకి వెళ్ళండి - జాబ్ కావాలంటే పార్టీ కార్యాలయాన్ని ఆశ్రయించండి - బిస్పి పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు



**రాయదుర్గం అక్టోబర్ 25 మనంన్యూస్ :**
జాబ్ వస్తే కంపెనీకి వెళ్ళండి.. జాబ్ పొందాలంటే పార్టీ కార్యాలయాన్ని ఆశ్రయించండి బిస్పీ పార్టీ రాష్ట్రకార్యదర్శిచెందనూరు నాగరాజు. రాయదుర్గం పట్టణానికి సమీపాన ఉన్న ప్రభుత్వ కే టి ఎస్ డిగ్రీ కళాశాల యందు బిస్పీ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా జాబ్ మేళా నియామకం కార్యక్రమాన్ని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజుఅధ్యక్షతననిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధికార ప్రతినిధి వందన కుమార్, జిల్లా కన్వీనర్ రంగస్వామి, జిల్లా అధ్యక్షులు గద్దెల నాగభూషణ, మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి,ఆ కళాశాల ప్రిన్సిపల్ హాజరయ్యారు. ఏర్పాటు చేసిన సభా వేదిక నందు జ్యోతి ప్రజ్వలన చేసి పలు కంపెనీల నుండి వచ్చిన ఉద్యోగుల నేతృత్వంలో నిరుద్యోగ యువతీ యువకులను ఇంటర్వ్యూలు నిర్వహిం చారు. నియోజకవర్గంవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు ఈ అవకాశన్ని సద్వినియోగ పరుకున్నారు. ఈ సందర్భంగా బిస్పీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వందన కుమార్ మాట్లాడుతూ పార్టీ చిందనూరు పై ఉంచిన నమ్మకాన్ని ఆయన ఈ విధంగా పార్టీ నుండి ఎటువంటి హామీ, ఆదేశాలు లేకున్నా తన స్వంత ఆలోచనతో ఇంత మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశన్ని కల్పించడం నిజంగా పార్టీ కి, నిరుద్యోగులకు ఇలాంటి నాయకుడు అవసరం అని కొనియాడారు.కేటీయస్ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మేము విద్యను అందించగలం. అందులో చాలా తక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు రాకపోచ్చు. కానీ ఇలాంటి సమయం లో వారికీ అండగా ఈ విధమైన మెగా జాబ్ మేళా ను నిర్వహించి వేల ఉద్యగాలు కల్పిస్తాం అంటూ ముందుకు వచ్చి ఇంత పెద్ద మొత్తం లో కంపెనిలను ఒప్పించి అవకాశాలు కల్పించడం చాలా శ్రమతో కూడుకున్నది. ఇందుకు అన్ని విధాలాశ్రమించికంపెనిలను నిర్యుద్యోగుల చెంతకే తెచ్చిన ఘనత చిందనూరు నాగరాజు కే దక్కిందని అన్నారు. అనంతరం చిందనూరు మాట్లాడుతూ జాబ్‌కు సెలెక్ట్ అయినవారు కంపెనిలకు వెళ్ళండి..ఉద్యోగం కావాలంటే పార్టీ కార్యాలయ్యాని ఆశ్రయించండి అన్నారు. నిరుద్యోగుల, ప్రజలకు కు శ్రామికుడు గా పని చేస్తా వారి ఆశయాల కోసం కార్మికుడిని అవుతా.ఇలాంటి జాబ్ మేళా కార్యక్రమాలను ప్రతి 6 నెలలకు ఒకసారిబిస్పి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తానన్నారు. ప్రస్తుతం ఈ ఇంటర్వ్యూ లకు 1 వెయ్యి మంది హాజరు కాగా అందులో 216 మంది వివిధ కంపెనీ లకు నియామకం అయినట్టు ఆయన మీడియా కు వెల్లడించారు. అంతకు మునుపే వచ్చిన కంపెనీల వారికి, పెద్దలకు, సన్మానం చేసారు.ఈసందర్భంగా నియమితులైన నిరుద్యోగులకు నియామక పత్రాలు చిందనూరు, ఆ పార్టీ పెద్దలు,ప్రిన్సిపాల్‌చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, జానకి రాముడు, ఉలిగప్ప,తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరిన మండల కన్వీనర్ ఓ గోపాల్ రెడ్డి



**అమడగూరు అక్టోబర్ 25 మనంన్యూస్ :**
రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సూచనలు మేరకు అమడగూరు మండల కేంద్రం లోని శ్రీ చౌడేశ్వరి దేవి కళ్యాణ మండపంలో పార్టీ సభ్యత్వ కార్యక్రమం జరగనున్నది. కావున ఉద యం 10 గంటలకు ప్రతి ఒక్కరూ ఓటర్ కార్డు ?100 డబ్బులు తీసుకొని సభ్యత్వం చేసుకోవా ల్సిందిగా కోరుతున్నాను. వంద రూపాయలు సభ్యత్వం చేసుకున్న వారికి ఐదు లక్షల ప్రమాద బీమా తెలుగు దేశం పార్టీ అందిస్తుందన్నారు. శాశ్వత సభ్యత్వంకు లక్ష రూపాయలు చెల్లించాలన్నారు. అదేవిధంగా పాత సభ్యత్వం కార్డులు ఉన్నవారు సభ్యత్వం కార్డు తీసుకొని రావాలని కోరారు .కావున ఈ కార్యక్రమానికి స్టోర్ డీలర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, బూతు కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జులు,క్లస్టర్ ఇన్చార్జిలు,ఆనిమేటర్లు,ఫీల్డ్ అసిస్టెంట్ లు, తెలుగు యువత నాయకులు, తెలుగు మహిళలు,ఐటిడిపి,టీ ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరూ హాజరయ్యి సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# విధి నిర్వహణలో వైద్యులు సమైక్యంగా పనిచేయాలి



**పుట్టపర్తి అక్టోబర్ 25 మనంన్యూస్ :**
జిల్లాలోని వైద్యులు విధి నిర్వహణ విషయంలో అందరూ సమైక్యంగా ఉంటూ సమస్యలపై చర్చిస్తూ పరిష్కరించు కోవాలని శ్రీ సత్యసాయి జిల్లా వైద్యాధికారిని డాక్టర్ మంజువాణి పేర్కొన్నారు. జిల్లా వైద్య కార్యాలయంలో శ్రీ సత్య సాయి జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులంతా విధి నిర్వహణలో ప్రజలకు అందించాల్సిన సేవలలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి ప్రజలను వారి సమస్యలను నివృత్తి చేసి, వైద్య సేవలు అందించి వారితో మెప్పు పొందాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేసే వైద్యులు నిర్వహించాల్సిన విధి నిర్వహణ గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సిల్వియా సాలోమన్, డైరెక్టర్ ఇమునైజేషన్ ఆఫీసర్ నాగేంద్ర నాయక్ డి పి ఎం ఓ డాక్టర్ కుల్లాయప్ప నాయక్, డాక్టర్‌తిప్పయ్యడాక్టర్,శ్రీదేవి, నివేదిత పాల్గొన్నారు.

# గ్రామాల్లోకి వెళ్ళండి ప్రజలకు అవగాహన కల్పించండి



**పుట్టపర్తి అక్టోబర్ 25 మనంన్యూస్ :** గ్రామాల బాట పట్టి ప్రజలకు అసాంఘిక కార్యకలాపాలు పై అవగాహన కల్పించాలని గ్రామ సచివాలయ మహిళా పోలీసులకు పోలీస్ అధికారులు సూచించారు. శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి రత్న ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మహిళా పోలీసులకు సూచించారు. జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లో శుక్రవారం మహిళ పోలీసులతో సమావేశం నిర్వహించారు.సైబర్ క్రైమ్, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్,రోడ్డు ప్రమాదాలు,జూదాలు, మట్కా గంజాయి, వంటి వాటిని నియంత్రించడంలో భాగంగా మహిళా పోలీసులు గ్రామాలకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

**విస్తృతంగా వాహనాల తనిఖీలు :** జిల్లావ్యాప్తంగా శుక్రవారం సాయంత్రం వాహనాలు పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అక్రమ రవాణా కు అడ్డుకట్టు వేసే విధంగా చర్యలు చేపట్టారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనదారులకు సూచించారు. లైసెన్సు లేని వాహనాలకు చలానాల వేశారు. గ్రామాలలోకి వెళ్లి ప్రజలందరికీ ప్రజలతో మమేకమై ఎలాంటి గొడవలు కక్షలు వెళ్ళకూడదని గ్రామాలలో ప్రజలందరూ ప్రశాంతంగా ఉండాలని పోలీసులు సూచించారు. సమస్యలు సృష్టించాలని చూస్తే అటువంటి వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. కొత్త వ్యక్తులు, రైల్వే స్టేషన్లలో బస్టాండ్లలో అనుమానిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలియజేశారు.

# పుణ్యవతీ.. ఇవేనా నీ పుణ్యాలు!



- అడుగడుగునా అన్నదాతల గోడు
- పూర్వపు పట్టాలను ఇతరుల పేర్లపై ఆన్‌లైన్ మార్పు
- ఉన్నతాధికారుల ఆదేశాలు డోంట్ కేర్
- ముఖ్య ప్రజా ప్రతినిధులకు తలనొప్పిగా ఆమె విధులు
- అనంగు కోటరీతో 'భూం' పెత్తందారులకు సేవలు
- అధికారిణి తీరుపై అన్నదాతల కుటుంబాల్లో కన్నీరు

**బుక్కరాయసముద్రం, అక్టోబర్ 25 మనంన్యూస్ :**

ఆమె పేరులో పుణ్యం ఉంది. అయితే ఆమె చేసే విధుల్లో అన్నదాతల గోడు దాగి ఉంది. కిందిస్థాయి సిబ్బంది సూచనలు పట్టించుకోదు.. పైస్థాయి ఉన్నతాధికారులు, పాలకుల ఆదేశాలు ధిక్కరిస్తుంది. ఆమెకు సంబంధించిన అనంగు కోటరీతో 'భూం' పెత్తందారులకు పెద్దపీట వేస్తూ.. సేవలు చేస్తుందన్న విమర్శలు బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ అధికారిణి తీరుపై అన్నదాతల కుటుంబాల్లో కన్నీరు వరదై పారుతుంటే, ముఖ్య ప్రజా ప్రతినిధులకు తలనొప్పిగా తయారైందని తెలిసింది. పూర్వపు పట్టాలను 'భూ' హక్కుదారులకు తెలియకుండానే వారికి ఎలాంటి నోటీసు ఇవ్వకుండానే.. తనకు నచ్చిన వారికి ఆన్‌లైన్ చేయించడంలో ఈమెకు ఈమె సాటి. పుణ్యవతి ఇవేనా.. నీ పుణ్యాలు అంటూ.. అడుగడుగునా అన్నదాతలు గోడు కొట్టుకుంటుంది.

### ఒక్కసారి ఏమి ఈ అధికారిణి చేసిన ఆ పుణ్యాలు పరిశీలిస్తే..

బుక్కరాయసముద్రం సిద్ధరాంపురం సర్వేనెంబర్ 93/7 లెటర్‌లోని సాగుభూమిని బుక్కరాయసముద్రం మండలంలోని పూర్వ కాలపు పట్టాకు సంబంధించిన ఓబుల్ రెడ్డి పేరు మీద ఉన్న వన్-బీని ఎలాంటి నోటిసు ఇవ్వకుండానే సెప్టెంబర్ 23వ తేదీ వరకు ఆయన పేరు మీద ఉన్న ఆన్‌లైన్‌ను స్థానిక విలేజ్ రెవెన్యూ అధికారి ప్రమేయం లేకుండా పి.కొండన్న సన్నాఫ్ పుల్లారెడ్డి పేరు మీదకు ఆన్‌లైన్ ఎక్కించింది. అది కూడా నిజమైన సాగులో ఉన్న 'భూ'యాజమానికి తెలియకుండా ఆ అధికారిణి అనంగు కోటరితో ఈ వ్యవహారం నడపడం విశేషం.

**ఇలా చెప్పుకుంటూ పోతే..** ప్రతి సోమవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్పందనలో మండల వ్యాప్తంగా పలు గ్రామాలు నుండి ప్రజలు, అన్నదాతలు ఎన్నో సమస్యలపై అర్జీలు సమర్పిస్తూ ఉన్నారు. అయితే వచ్చిన అర్జీలలో 10 శాతం కూడా పరిష్కరించకపోవడంతో వారు సైతం కలెక్టర్ కార్యాలయాన్ని సంప్రదిస్తున్నారని తెలిసింది. ఇక్కడ మరో కొసమెరుపు ఏమిటంటే.. ఈమె కార్యాలయానికి వచ్చేవారికి సమస్య పరిష్కరించకపోగా కొత్త సమస్యలు తెచ్చిపెడుతుందని బాధితులు పలువురు ఆవేదన చెందుతున్నారు. అంతే కాదండోయ్.. మరిన్ని వివరాలు మరో సంచికలో.




ROR1b Report
జిల్లా: Anantapur - అనంతపురం | మండలం: BUKKARAYASAMUDRAM, బుక్కరాయసముద్రం | గ్రామం: SIDDARAMPURAM, సిద్ధరాంపురం | Khata No: 1472

## ఐదేళ్ల పాటు తోపుదుర్తి 'భూ' మాఫియా నడిచింది

**అనంతపురం, అక్టోబర్25 మనంన్యూస్ :**

చెన్నేకొత్తపల్లిలో ఐదేళ్ల పాటు తోపుదుర్తి భూ మాఫియా రాజ్యమేలిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రెవెన్యూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా చెన్నేకొత్తపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఆర్డీఓ మహేష్, మండల అధికారులతో కలసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి తమ బాధలు చెప్పుకున్నారు. ఎక్కడ చూసినా.. ఒకరి భూమి మరొకరిపై ఆన్‌లైన్‌లో మారిపోయిందని.. వైసీపీ ప్రభుత్వంలో చేపట్టిన సర్వేలో తప్పుల గురించి ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. చెన్నేకొత్తపల్లి 42, న్యామద్దల 15, ముష్టికోవెల 4, నాగసముద్రం 20, ప్యాదిండి 19, మేడాపురం 8, పులేటిపల్లి 20, కనుముక్కల 21, వెల్దుర్తి 1, గంగినేపల్లి 7 ఫిర్యాదులు చొప్పున మొత్తం మండలంలోని అన్ని గ్రామాల నుంచి 157 వినతుల్ని ఆర్డీఓ, ఎమ్మెల్యే సునీత స్వీకరించారు. ప్రతి ఒక్కరితో ఒపికగా సమస్యలు విని.. వాటిలో ఏమైనా తక్షణమే పరిష్కరించే వీలుందేమో చూడాలని అధికారులకు సూచించారు. లేదంటే నిర్ణీత గడువులోగా వారి వినతులపై స్పందన ఉండాలన్నారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ రైతుల బాధలు వింటుంటే.. గత ప్రభుత్వంలో వ్యవస్థ ఎంత దారుణంగా పని చేసిందో అర్థమవుతోందన్నారు. రైతులు తమ భూమి రికార్డులు మార్చేశారని.. అధికారులు



చుట్టూ తిరిగితే పట్టించుకోరని.. పోలీసుల వద్దకు వెళ్తే తమకు సంబంధం లేదని ఇలా వేధింపులకు గురి చేశారన్నారు. ముఖ్యంగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అతని సోదరులు చెన్నేకొత్తపల్లిలో అనేక భూ ఆక్రమణలకు పాల్పడ్డారన్నారు. ఎన్నో పంచాయతీలు చేసి భూములు కాజేశారన్నారు. డాబానే రెవెన్యూ కార్యాలయంగా, పంచాయతీలకు అడ్డాగా మార్చేశారన్నారు. భూములు ఇష్టానుసారం ఆన్‌లైన్‌లో పేర్లు మారిపోవడానికి చెన్నేకొతపల్లి 2 వీఆర్ఓ లోకేష్ కారణమని.. అలాంటి వ్యక్తిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆమె ప్రశ్నించారు. పైగా ఆయనకు పుట్టపర్తి ప్రాంతంలో పోస్టింగ్ ఎలా ఇస్తారన్నారు. తోపుదుర్తి సోదరుల భూ మాఫియాను మొత్తం బయటకు తీస్తామని.. బాధితులకు న్యాయం చేస్తామని సునీత అన్నారు.

## గార్లదిన్నెలో బీజేపీ సభ్యత్వ నమోదు



**అనంతపురం, అక్టోబర్ 25 మనంన్యూస్ :**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం గార్లదిన్నె మండలంలో నిర్వహించారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ, బీజేవైఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శింగనమల నియోజకవర్గ బీజేపీ సభ్యత్వ నమోదు ఇన్‌ఛార్జ్ వెన్నపూస గంగా రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బీజేపీ ప్రభుత్వంలో ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో యువత మొత్తం బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. సభ్యత్వ నమోదులో కూడా అధికంగా యువత పాల్గొంటున్నట్లు వెన్నపూస గంగా రాజేష్ తెలిపారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రవిరాజా, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్ట రాజా, శింగనమల నియోజకవర్గ బీజేపీ సభ్యత్వ నమోదు కోకన్వీనర్ తిప్పలూరు కొండారెడ్డి, గార్లదిన్నె మండల అధ్యక్షులు గోవిందు, నార్పల మండల బీజేపీ నాయకులు కడపం దామోదర్, బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన అధికారులు



**అనంతపురం, అక్టోబర్ 25 మనంన్యూస్ :**

అనంతపురం జిల్లా విజిలెన్స్ ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న వైబీపీటీఏ ప్రసాద్, విజిలెన్స్ సీఐ శ్రీనివాసులు అనంతపురం క్యాంప్ కార్యాలయంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే అనంతపురం హంద్రీనీవా 7వ డివిజన్ ఈఈగా బాధ్యతలు తీసుకున్న జి.శ్రీనివాసులు, విద్యుత్ శాఖ అనంతపురం ఏఈ సోమశేఖర్ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను గౌరవపూర్వకంగా కలిశారు.

## సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి

**పార్టీ శ్రేణులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**

**అనంతపురం, అక్టోబర్ 25 మనంన్యూస్ :** రేపటి నుంచి తెలుగుదేశం పార్టీ చేపట్టబోయే సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశ్యం చేశారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో ఆమె సభ్యత్వ నమోదు పై నాయకులతో సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జనం నుంచి వచ్చిన పార్టీ అని.. మన బలం ఏంటన్నది ఈ సార్వత్రిక ఎన్నికల్లోనే అర్థమైందని సునీత అన్నారు. ఈ దీపావళికి ప్రతి కుటుంబానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుతం పార్టీ అధిష్టానం సూచించిన విధంగా శనివారం నుంచి సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్కరూ చురుగ్గా పాల్గొనాలన్నారు. వంద రూపాయలతో సభ్యత్వ తీసుకుంటే.. రెండేళ్ల పాటు 2లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం ఉండేదని.. కానీ ఇప్పుడు అదే వంద రూపాయలతో 5 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించారన్నారు. కుటుంబ పెద్దకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే.. వారి పిల్లల చదువులు, ఉద్యోగాలు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తుందన్నారు. లక్ష రూపాయలు చెల్లిస్తే.. శాశ్వత సభ్యత్వం ఉంటుందన్నారు. భవిష్యత్‌లో కార్యకర్తలకు, నాయకులకు ఏవైనా పదవులు రావాలన్నా.. కచ్చితంగా సభ్యత్వ నమోదు తప్పనిసరిగా ఉండాలన్నారు. సభ్యత్వ నమోదు అన్ని మండలాల్లో ప్రారంభమవుతుందని.. ప్రతి మండలంలో, ప్రతిరోజు ఒక్కొక్క గ్రామంలో ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఇద్దరు సభ్యులతో పాటు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో సభ్యత నమోదు ఉంటుందని వివరించారు. నాయకులు మన పార్టీ సానుభూతిపరుల ఇళ్ల వద్దకు వెళ్లి ఈ కార్యక్రమం నిర్వహించే బాధ్యత తీసుకోవాలని సునీత సూచించారు.